# ఫలశ్రుతి

పాలగుమ్మి పద్మరాజు

రేపు నా పుట్టిన రోజు - రేపటితో నాకు అరవయి ఏళ్ళు నిండుతాయి

పారమిత-తన కారు వెనక సీట్లో సుఖంగా పడుకుని వెనక పక్కకి అతివేగంగా ప్రయాణం చేస్తూన్న చెట్లకొమ్మల్నీ, అవి చీలుస్తూన్న ఆకాశాన్నీ, అందులో కదలకండా తన కారుతో సాగివస్తున్న మబ్బు తునకల్నీ చూస్తున్నాడు. అంటే వాటినే చూడ్డంలేదు అతను. వాటి వెనక రూపంలేన్ని, అంచులు కరిగిపోయిన కొన్ని ఆకారాల్ని అతను పునర్నిర్మించుకుంటున్నాడు.

పారమిత అతని పౌరుష నామధేయం. బౌద్ధసిద్ధాంతాల సారం ఆకలించుకుని వాటికి తన రచనలలో రూపకల్పన చేస్తున్న రోజులలో, అతని శిష్యబృందం - అతన్ని గురించి మాట్లాడినప్పుడల్లా పారమిత పదాన్ని ఉపయోగించేవారు ఒక దశాబ్దం ఈ విధంగా గడిచాక, హఠాత్తుగా తన గ్రంథం ఒకటి ప్రచురిస్తూ - రచయితపేరు పారమితగా అందులో అచ్చువేయించాడు ఈ మారుపేర్లంటే తనకు చిరాకని అంతకుముందు అంటున్నవాడు ఈ విధంగా తన పేరు మార్చుకునే సరికి, శిష్యబృందం పరమానందం పడ్డారు. కొందరు అభినందించారు. కొందరు కొంత సరదా, కొంత అభిమానం, కొంత కొంటెతనం జతపరచి, ఇదేమిటని ప్రశ్నించారు అందుకతను సమాధానంగా ప్రజాభిప్రాయానికి తల ఒగ్గడం ఎంత గొప్పవారికయినా తప్పదని అన్నాడు

ఆకాశంలోని మబ్బుల్లోంచి అతని మనోనేత్రాల ఎదట ఒక అపూర్వ రూపం సాక్షాత్కరించింది. ఆ రూపం అతని మరదలు రమాదేవి. అయితే అది ఆమె చిన్ననాటి రూపం. పండు తమలపాకువంటి మైఛాయ. పక్క పాపిడి, వాలుజడ, పాపిడిలో కలిసిపోయి ఒక చిన్న సుడి, కొంచెం ఒత్తయిన కనుబొమలు. విశాలమయిన కళ్ళలో అందమయిన మెల్ల. ఆ మెల్లకంటితో ఆమె నవ్వినప్పుడు చల్లని వానజల్లు పడినట్లుంటుంది. ఆ వానజల్లు ఎవరిమీదో చెప్పడం కష్టం తను ఎటు చూస్తున్నది ఎదటివాళ్ళకు తెలియడం కష్టమనీ, అంచేత తన చూపులతో తన ఇష్టం వచ్చినవాళ్ళను గమ్మత్తు చెయ్యవచ్చుననీ ఆమె ఆ నాడే గ్రహించిందని అతని గట్టి నమ్మకం

రమాదేవి కిప్పుడు ఏభయ్యోపడి — అయిదారుగురు పిల్లలు తల నెరసిపోయింది కనుబొమలు కూడా కొద్దిగా నెరుస్తున్నాయి మధ్య పాపిడి. కాని పాపిడి కిప్పుడు ఇంకోపక్కని అ సుడి అల్లాగే ఉంది. అది, మారకుండావున్న ఆమె మనఃప్రవృత్తికి ఒక బాహ్యచిహ్నంగా నిలిచిపోయింది. మెల్లకన్ను వెనకటిలాగే చిత్రంగా నవ్వి గాభరా పెడుతుంది.

శిష్యులు అతనికి మరునాడు పెద్ద ఎత్తున షష్టి పూర్తి ఉత్సవం తలపెడుతున్నారు. బ్రహ్మాండమంత ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాభిప్రాయానికి తలఒగ్గి అతను ఒప్పుకున్నాడు. ఉత్సవంలో అతను ప్రధాన విగ్రహంగా కూచోడం, అతన్ని అందరూ పొగుడుతూ ఉపన్యాసా

లివ్వడం, తలుచుకుంటే అతని మనస్సు ముడుచుకుపోతుంది.

అతను బాధగా ఒక్కసారి కళ్ళుమూసుకున్నాడు. పక్కనించి పోతున్న లారీ తాలూకు చప్పుడు, దుమ్ము అతన్ని మళ్ళీ ఈ లోకంలోకి తీసుకొచ్చాయి. ట్రంకురోడ్డునించి కొంచెం దూరంలో నిడదవోలు పోయేరోడ్డు కుడి పక్కకు చీలుతుంది.

''చెంచయ్యా, కుడిపక్కకి తిప్పు''అన్నాడు

చెంచయ్య చెప్పింది చెయ్యడమేగాని, ఎందుకని ఎన్నడూ అడగడు. అందుకే ఇరవయి ఏళ్లయినా అతన్ని మాత్రం మార్చలేదు. పనిమనుషులు నౌకర్లు, వంటమనిషి, చివరకు స్నేహితులు తరుచు మారిపోతుంటారు. నాలుగయిదు రోజులు ఎవరినన్నా రోజూ చూస్తుంటే అతనికి వినుగు పుడుతుంది. తన ఇంట్లోనేగాదు, ఏ ఊళ్ళోనూ అతను ఒక నెలకన్నా వరసగా ఉండలేడు.

''మీరెవరినీ ప్రేమించలేదా? పెళ్లెందుకు మానేశారు?'' అని అడిగాడొక శిష్యుడు.

''ఒకే పెళ్లాన్ని ఇన్నేళ్ళు చూస్తూ కూచుంటే మతిపోదూ?'' అన్నాడతను. ఎటువంటి ప్రశ్నలయినా శిష్యులతన్ని అడగొచ్చు. ఆ చనువిస్తాడతను.

అయినా అతను చెంచయ్యని మార్చలేదు. చెంచయ్యతో అతను ఏంచెప్పినా చెంచయ్యలో కదలిక కనబడదు. చెప్పిన పని చేసేస్తాడు. అతని రహస్యాలెన్నో చెంచయ్యకు తెలుసు. ఆ కారు వెనకసీట్లో ఎన్నో ఘట్టాలు-తను ఇతరుల యెడల వెర్రిగా ప్రవర్తించినవి-తనయెడల ఇతరులు వెర్రిగాప్రవర్తించినవి-కాని చెంచయ్య చూపుల్లోనయినా అవేవీ తెలిసున్న సూచనయినా ఉండదు. కాని చెంచయ్య స్తబ్ధుకాడు. తెలివి చురుకుదనం ఉన్న స్తబ్ధత్వం. బౌద్ధ సూత్రాలసారం ఏదో అతని మూర్తిలో ఉంది-పారమిత-ఒకరకంగా అన్నీ తెలిసి-ఒకరకంగా తెలివికి అతీతమయిన స్థితి.

చెంచయ్య ఎడల అతనికి కృతజ్ఞతతో కూడిన అనురాగం ఉంది. ముఖ్యంగా చెంచయ్య అతని జీవితంలోని సుడిగుండాల్లో కూడా ఉంటూ, దూరంగా అంటీ ముట్టకండా ఉన్నాడు.

చెంచయ్య కారుని సరిగా రమాదేవిగారి ఇంటిముందు ఆపాడు. ఏం చెయ్యాలో చెంచయ్యకి చెప్పకుండానే తెలుసు.

''బాబాయొచ్చాడమ్మోయి,''అని అరిచాడు నాలుగో కొడుకు రంగప్ప. రంగప్ప మూడు మూర్తులా తల్లి పోలిక.

''నీ షష్టిపూర్తి ఆహ్వాన పత్రం వొచ్చింది.'' అంది రమ.

''అందుకే రాజమండ్రి పోతున్నాను. ఒకసారి నిన్ను చూసిపోదామని ఇలా వచ్చాను,'' అన్నాడతను.

''అదేమిటి? అంటే నన్ను రావొద్దని చెప్పడమా?'' అంది రమ. అందులో కొంటెతనం ఉందో లేదో అతను తేల్చుకోలేకపోయాడు.

నీకు రూపమ్ములేదు కాని సకలాకృ
తులకు మూలమైనది నీ కనుల కదలిక

వెర్రి కుర్రతనంలో ఆమెనుద్దేశించి వ్రాసిన పద్యపాదాలవి. చటుక్కున జ్ఞాపకంవచ్చాయి. అతను ఆమెవేపు చూశాడు.

* * *

నాకు రేపటితో అరవయి ఏళ్లు నిండుతున్నాయి - అదొక పర్వదినం.

శిష్యులంతా అతి ఉత్సాహంగా అతనికోసం ఎదురు చూస్తుంటారు. వేదిక చక్కగా అలంకరిస్తారు. రేపు అన్నిరోజులవంటిదీకాదు. రేపు వేరు. రేపు మరొక రోజు.

అప్పుడతని వయస్సు పాతిక సంవత్సరాలు. అప్పుడతనికి బ్రతుకంతా ముందు ఉంది. ఎందరో కట్నం కానుకలతోసహా తమ పిల్లల్ని ఇస్తామని తయారయారు. అతను వెటకారంగా నవ్వి ఊరుకున్నాడు. పెళ్ళి తనబోటివాళ్ళకి సరిపడదు. మామూలు మగవాళ్ళకి పెళ్లి. మాణిక్యంలాంటి వాళ్ళకి. మాణిక్యం అతనితోటివాడు. అతనికి భోజనం నిద్ర ఆ రోజుల్లో జీవితానికి ప్రధాన లక్ష్యాలు. రమ దిక్కులేని పిల్ల. తల్లి పోయింది. తండ్రి త్రాగుడుక్రింద ఉన్న ఆస్తి కర్చుపెట్టేశాడు. అతనితండ్రి ఆమెను

చేరదీసి పెంచాడు. అతనితోపాటు పదిసంవత్స రాలు పెరిగింది.

నాలుగు మండువాల ఇల్లు. దక్షిణంవేపు అన్నివేపులా గోడలున్న పెరడు. అందులో ఒకమూల తెగపెరిగిన మల్లె పందిరి. ఇల్లు పాతది. ఉత్తరపుగోడ నానుకుని పెరిగిన పెద్ద చింతచెట్టు ఇంటిగోడని కొంతవరకు తినేసింది గాలి వీచినప్పుడల్లా చెట్టుకొమ్మలు కప్పమీద రాసుకుని పెంకుల్ని కిందికి తోసేసేవి అతనూ రమా చెట్టెక్కి లేతచింతకాయలు కోసుకు తినే వారు. పెంకులచాటున దాచిపెట్టిన ఉప్ప పొట్లా లుండేవి చింతకాయలు ఉప్ప అద్దు కుని రమ పరపర నమిలేది అతనూ నమిలే వాడు చింతకాయలు తిన్న తరవాత పళ్ళు పులిసి అతనికి అన్నం సహించేదికాదు రమ మాత్రం శుభ్రంగా తినేది

మామ-అంటే రమ తండ్రి - త్రాగుడుకోసం డబ్బు అవసరమయినప్పుడల్లా అతని తండ్రి దగ్గరకొచ్చి కాళ్ళావేళ్ళా పడేవాడు. అతని తండ్రి అసహ్యించుకున్నా, చివరికి డబ్బు పారేసేవాడు డబ్బు తీసుకున్న తరవాత మామ మళ్ళీ కనిపిస్తే ఒట్టు రమ తాగివచ్చిన తండ్రిని అతి ఆదరంతో పడుకోబెట్టేది. అతని అర్ధంలేనివాగుడు అంతా శ్రద్ధగా వినేది ఊఁ కొట్టేది అతను మగత నిద్రలో మునిగిపోగానే అతనిమీద దుప్పటికప్పి, దీపం ఆర్పేసి ఇవతలికివచ్చేసి మామూలుగా కబుర్లుచెప్పేది రమ పెళ్లినాడు కన్యను ధారపొయ్యడానికి అతను రాలేదు గుడి ఆవరణలో తాగి పడు కున్నాడని తరవాత తెలిసింది అతని తల్లీ తండ్రీ పీటలమీద కూర్చుని కన్యాదానం చేశారు

గుడిపైనున్న విష్ణుచక్రం కొద్దిగా పక్కకొరి గింది. మదురగోడ చాలాభాగం కూలిపోయింది అక్కడక్కడ రాళ్ళు ఊడిపోయాయి పచ్చ గన్నేరు మొక్కలు గుడిచుట్టూ నంబిఆచార్లు స్నానం చేసి నామాలు పెట్టిన పెద్ద కంచుగిన్నెతో నీళ్లు తెచ్చుకునేవాడు. రమా అతనూ ఎన్నో సాయంకాలాలు ఆ గుడి ఆవ రణలో గడిపారు. ఎప్పుడూ ఇద్దరిమధ్యా ఏవో వాదోపవాదాలు జరుగుతుండేవి. "ప్రక్కింటి సుబ్బన్న పెళ్ళాం మంచిదా? చెడ్డదా?"—"కరణం గోపాలం ఎందుకు అస్తమానూ దగ్గు తాడు?"—"వెంకమ్మ వీరాస్వామితో నిజంగా లేచిపోయిందా?"—

* * *

నాకు రేపటితో అరవయిఏళ్లు నిండుతాయి. నా జీవితం వృధాకాలేదు లోకాని కెంతో నే నిచ్చాను. నా హృదయాన్ని ముక్కలు ముక్కలుగా కోసి వాటినన్నిటినీ రచనలుగా మలిచి లోకాని కిచ్చాను నేనుపడ్డబాధ లోకాని కేంతెలుసు నాకు సుఖంలేదు. కాని లోకానికి సంతోషాన్నిచ్చాను. నాకు తృప్తిలేదు. లోకానికి పరిపూర్ణమైన తృప్తిని అందించాను లోకాన్ని నే నెరుగుదును కాని లోకం నన్నెరుగదు - నా పేరు స్మరిస్తుంది ఆ పేరుకి సమ్మానాలు చేస్తుంది నా వ్యక్తి లోకం కాలికింద నలిగి నలిగి బాధపడుతుంది. బాధలోనుంచి గాని రచనలు రావు కాని ఆ రచనలు ప్రజలకు సుఖాన్నే అందిస్తాయి

రమ, ఆమె భర్త వెనకసీట్లో కులాసాగా కూర్చున్నారు. వేళాకోళా లాడుకుంటున్నారు, చిన్న పిల్లల్లాగ అవును వడ్డీ వ్యాపారాల్లో మునిగి తేలేపాళ్ళు వయస్సుతో పెరగరు. రమ తత్వంకూడా అచ్చంగా అలాంటిదే. అతని పద్యాలు విని ఆమె నవ్వేది. ఆమెకు మంచి తిండి ఇష్టం మంచి గుడ్డలు ఇష్టం మంచి నగలు ఇష్టం ఊహాలూ ఉద్యాన వనాలూ ఇవన్నీ ఆమెకు దూరం. ఒకరకంగా రమ మంచి మొగుణ్ణే సంపాదించుకుంది— తనలాంటి తత్వమే మొగుడుదీని.

"రమనిపెళ్ళి చేసుకోకూడదురా?-అన్నాడు అతని తండ్రి. అతను నవ్వాడు. పెళ్ళిని గురించి తండ్రికి ఒక పెద్ద ఉపన్యాసం ఇచ్చా డతను అంతావిన్న తరవాత తండ్రి అడిగాడు- "అదంతాసరి, ఇంతకీ దాన్ని నువ్వు చేసుకుం టావా లేదా?"

ఆ ప్రశ్నకి సరిఅయిన సమాధానం రమ పెళ్ళి అయిపోయిందాకా అతనికి తెలిసేలేదు. చిత్రం. రమకి ఈ సంగతి తెలుసు. అయినా

ఆమె అతనితో ఈ ప్రస్తావనే తేలేదు ఆమె ఏమాత్రం సూచనచేసినా అతను స్పష్టంగా తన హృదయం విప్పేసేవాడే. అయితే ఆమె లేత చింతకాయలు ఉప్పద్దుకుని తింటూనే కూర్చుంది. పెళ్ళినాడుకూడా ఏదో అవాంతరం వచ్చి పెళ్ళి ఆగిపోతుందని అతను ఆశించాడు. ఆ నాటిరాత్రి అతనికి రకరకాల కలలొచ్చాయి. అన్నీ పెళ్ళి ఆగిపోడాన్ని గురించే.

రమని తనుపెళ్ళాడి ఉంటే ?— అతని మనస్సు నవ్వింది. అప్పుడొక రాతబల్లదగ్గర కూర్చుని, ఆమె భర్తలాగే అతనూ వడ్డీవ్యాపారం చేస్తూండును నలుగు రయిదుగురు పిల్లల్ని కని ఉండును వెనక సీట్లో కూచుని రమతో వెర్రి వేళాకోళాలాడుతుండును. అప్పుడు లోకానికి ప్రజ్ఞాపారమిత ఎవరందిస్తారు? ఇంతటి శిష్యబృందానికి ఆచార్యత్వం ఎవరు వహిస్తారు? కళ, కళాతపస్వి జీవితాన్ని బలిగొంటుంది. తను నటించి అతను లోకానికి అనశ్వరమయిన ఆనందాన్ని ప్రసాదిస్తాడు వెయ్యిమంది రమలుకలిసినా ఒక్క కావ్యానికి సరిరారు.

కళ నశిస్తే ఏం? లోకమంతా రమలతో నిండిపోతే ఇంక కళ ఎందుకు? జీవితం గొప్పదా? కళ గొప్పదా? సందేహం ఏముంది జీవితమే కళంతా ఈ సత్యాన్నేగా నిరూపించేది అయితే కళకోసం జీవితాన్ని ధ్వంసం చేసుకోడం ఎంత వెర్రితనం ఎంత అవివేకం జీవితం, అనుభవం, అదే అసలీ లోకంలోకంతకీ ప్రధానమయినది అన్ని కళలూ నశించిపోయినా జీవితం మిగలాలి

రేపు నా పుట్టినరోజు

కారు గౌతమీ గ్రంథాలయం ముందు ఆగింది, రమా, భర్తా, కారు దిగారు అతను ముందు సీట్లో నిద్రపోతున్నాడు. అకారణాశ్రువులు అతని కళ్లవెంట కారుతున్నాయి రమ అతన్ని మేలుకొలిపింది అతను కళ్లు నులుపుకుంటూ లేచాడు.

రేపు నా పుట్టినరోజు-రేపు నా షష్టి పూర్తి

[ఆలిండియా రేడియో ప్రసారితం.] ★

# పూవు బ్రతుకు

పి.శ్రీదేవి



"ఒకనాటి బ్రతుకుకే ఈ మురిపె మేలనే
ఏనాటి సుకృతమే ఈ నాటి నీ సొగసు!"
"తొలిజన్మలో నేను తలిరు బోణిగ పుట్టి,
మలి జన్మలో నేను మలిచేటి శిల్పినై,
మరియొక్క జన్మలో మురిపించు కవినియై,
తరువాతి జన్మలో తపసినై వెలిశాను.
ఆ సొగసు ఆ జిలుగు ఆ కవిత ఆ తపము
నాలోన వెలసినవి నాలోన విరిసినవి."
"ఇంతచక్కనిదాన వింత సొగసులరాణి
విట్టివాడితి వేమె! ఇట్టె రాలితి వేమె?"
"వనితనై వలచి వలపించి నిరసించి నానోయీ!
శిల్పినై శిలల దయమాలి బలికివెట్టితినోయీ!
కవినియై నేనె కవినంచు గర్వించినానోయీ!
తపసినై కూడ స్వార్థమునె తలచుకొన్నానోయీ!
ఆ నాటి ఆ ఉసురు ఆ పాపమూ గర్వమూ స్వార్థమె
నన్ను శపించినవోయీ నన్నుసురుపెట్టిన వోయి!"